నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మంచిర్యాల
# కుమ్రం భీం ఆసిఫాబాద్

బుధవారం 22 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 22, 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు PAGES : 12


## నాడు నాభర్తను కాంగ్రెసోళ్లే పొట్టన పెట్టుకున్నరు.



దహెగాం, నవంబర్ 21 : కాంగ్రెస్ మళ్లీ వస్తే చీకటి బతుకులే అయితయ్. 17 ఏండ్ల క్రితం నా భర్తను కూడా వాళ్లే పొట్టన పెట్టుకున్నరు. రాత్రి పూట పొలం కాడికి నీళ్లు పెట్టబోయి అక్కడే షాక్ కొట్టి ఆయన చనిపోయిండు. నాడు ఏ ఒక్క లీడరూ పట్టించుకోలే. పొలాలకు సరిగ్గా నీళ్లియక ఎన్నో ఇబ్బందులు పెట్టిన్రు. రైతులు అరిగోస పడుతుంటే చూసి సప్పుడెకున్నరు. గియ్యాల రైతులకు ఏదో మంచి చేస్తమని కథలు చెబుతున్నరు. పగటిపూట కరంటు ఉండుంటే నా భర్త రాత్రి పొలం కాడికి పోయే పని పడకపోయేది. ఆయనకు కరెంట్ షాక్ కొట్టకపోయ్యేది. గిప్పుడు రాత్రింబవళ్లూ కరెంటు ఉంటున్నది. ఎప్పుడంటే అప్పుడు పొలానికి నీళ్లు పెట్టుకుంటున్నం. నా భర్త పోయినంక నేను కష్టపడి పిల్లల్ని పెంచి పెద్దజేసుకున్న. గిప్పుడు నా ఆరోగ్యం కూడా బాగుంటలేదు. నాకు మూడెకరాల భూమి ఉన్నది. కాంగ్రెసోళ్లు చెప్పేది నమ్మితే మళ్లీ రాత్రిపూట పొలం కాడ కరంట్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి వస్తది. గీళ్లను నమ్ముకుంటే వాళ్లకు వాళ్లకే పడది. ఇగ మనకేం మంచిగ చేస్తరు. అందుకే మంచి చేసేటోళ్లనే గెలిపించుకోవాలె. గిప్పుడు మంచి ఎవరు చేస్తాన్రో అందరికీ తెలుసు. రైతులంతా ఒక్కసారి ఆలోచించి ఓటెయ్యాలె.

**- జర్పుల అమృత, మర్రిపల్లి**



# 10 హెచ్‌పీ.. తడికి మోపెడు..

**పెద్ద మోటరుతో రైతులను ఆర్థికంగా దెబ్బ తీసేందుకు కాంగ్రెస్ కుట్ర**

- అన్నదాతలపై పంపు సెట్లు, పైపులు, వైర్లు, స్టార్టర్లు, మెకానిక్‌లు, కూలీల భారం
- ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు భారం పడి కాలిపోయే అవకాశం
- మూడు గంటల కరెంటుతో బతుకులు ఆగమవుతాయని ఆగ్రహం

**కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతది..** వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు పోయి మూడు గంటల విద్యుత్ వస్తది. ఈ మూడు గంటల కరెంటుతో ఒక్క మడి కూడా పారదు. ఫలితంగా పంటలు ఎండి, భూములు నెర్రలువారి దిగుబడులు తగ్గుతయ్. పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు కాడి వదిలేసే పరిస్థితులు వస్తాయి. మన వద్ద సాధారణంగా 3,5 హెచ్‌పీ మోటర్ వాడుతం. కాంగ్రెసోళ్లు 10 హెచ్‌పీ వాడాలని చెబుతున్నరు. ఈ పెద్ద మోటార్ కొనాలంటే మోటర్, పంపు సెట్లు, పైపులు, వైర్లు, స్టార్టర్లు, మెకానిక్‌లు, కూలీలకు కలిపి రూ.ఒక లక్షకుపైగా డబ్బులు అవుతాయి. ఈ డబ్బులు ఎవరిస్తరు. కాంగ్రెసోళ్లు చెప్పడం తప్పా ఇవ్వరు. మరీ రైతన్నలే భరించాలి. వీటిని కొనాలంటే అప్పులు చేయాలి. లేకపోతే భూములు అమ్ముకోవాలి. పాత మోటర్లను తుక్కు కిందికే అమ్మాలి. ఇంకా.. పంట నష్టం వస్తది. పెద్ద మోటర్లతో అదనపు భారం పడి తడికి మోపెడు అవుతది. దీనికి తోడు ట్రాన్స్‌ఫార్మర్ల మీద లోడు పడి కాలిపోయే దుస్థితి ఉంది. వీట న్నింటికంటే కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వకుంటే సరిపోతుందని రైతన్నలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. **- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ)**

.. మధ్యపేజీలో



## కాంగ్రెసోళ్లనే ఎళ్లగొట్టాలే..



ధరణిని తీసేస్తమని కాంగ్రెసోళ్లు అంటున్నరు. ప్రజలకు మంచి చేసే ఏదీ వాళ్లకు నచ్చదు. ధరణితో పట్టెదారుకే భూమిపై పూర్తి హక్కు ఉంటుంది. ఇంతకు ముందు కాస్తు కాలమ్ ఉన్నప్పుడు ఎవరైన కాస్తు చేస్తే వారి పేరు అందులో రాసేవారు. దీంతో కొన్ని రకాల ఇబ్బందులు ఎదురయ్యేటివి. ఇప్పుడు అటువంటి ఇబ్బంది లేదు. ధరణి చట్టం రాకముందు భూముల గొడవలు బాగా ఉండేవి. అధికారులు కూడా బాగా ఇబ్బందులకు గురిచేసి పైసలు వసూలు చేసేవారు. గిప్పుడు అటువంటి ఇబ్బందులు లేవు. మళ్లీ ఈ కాంగ్రెసోళ్లు చెయ్యవట్టి భూ తగాదాలు పెరిగేలా కనిపిస్తున్నయ్. కాంగ్రెసోళ్లను నమ్మితే మొదటికే మోసం వచ్చేట్లు ఉంది.

**- తుమ్మిడె నానాజీ, దహెగాం**



# ధరణి పోతే అరిగోసే..

**'హస్తం' నేతల ప్రకటనపై అన్నదాతల్లో ఆందోళన**

.. మధ్యపేజీలో

**"దశాబ్దాల భూ సమస్యలకు** పరిష్కారం చూపుతున్న ధరణిపై కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కుతున్నది. పైసా ఖర్చులేకుండా సులభంగా.. వేగంగా.. పారదర్శకంగా రిజిస్ట్రేషన్లు సాగుతుంటే ఓర్వలేక పోతున్నది. అధికారంలోకి రాంగనే ఆ పోర్టల్‌ను ఎత్తేస్తమని చెబుతున్నది. గదే జరిగితే పటేల్, పట్వారీ వ్యవస్థకు మళ్లా బీజం పడుతది. దోపిడీ మొదలైతది. పైరవీకారులు, లంచావతారులు పుట్టుకొస్తరు. కాసులిస్తే భూ రికార్డులు సైతం తారుమారు చేస్తరు. మళ్లా కొట్లాటలు మొదలైతయి. ఆఫీసులు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తది.'' అని రైతులు మండిపడుతున్నారు. హస్తం నేతల రోజుకో ప్రకటనపై వారంతా ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగడం ఖాయమని, రైతుపక్షపాతి అయిన బీఆర్ఎస్‌కే అండగా నిలుస్తామని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ)**

- కౌలుదారు కాలంతో తిప్పలు తప్పవంటూ ఆగ్రహం
- మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థకు బీజం పడుతుందని మండిపాటు
- ఆఫీసులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి వస్తుందని ఆవేదన
- కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుడు ఖాయమంటున్న భూమి పుత్రులు



తాండూర్ మహేశ్వరి జిన్నింగ్ మిల్‌లో సోదాలు చేస్తున్న ఐటీ అధికారులు

..2లో

# ఐటీ దాడుల కలకలం

- మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సోదాలు
- ఏకకాలంలో పలుచోట్ల దాడులు చేసిన అధికారులు
- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో లావాదేవీలపై ఆరా
- పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారుల ప్రకటన

# ప్రచార కోలాహలం

- క్యాంపెయిన్‌లో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మోసాలను ఎండగడుతూ ప్రచారం
- జయహో బీఆర్ఎస్ నినాదాలతో హోరెత్తుతున్న పల్లెలు

.. లోపలి పేజీల్లో

బెజ్జూర్ : కుకుడలో ఎమ్మెల్యే కోనప్పకు కుంకుమ తిలకం దిద్దుతున్న మహిళ



తిర్యాణి : కొద్దుగూడలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికి పూలమాల వేసి ఆహ్వానిస్తున్న గ్రామస్తులు

